# నూర్జహాన్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

-వారు లేని లోటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజా కలం):

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు, ప్రజా ఉద్యమాల ప్రముఖ నాయకురాలు కామ్రేడ్ నూర్జహాన్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందనీ, ఆమె మరణం వామపక్ష ఉద్యమాలకు, ముఖ్యంగా కార్మిక, కర్షక ఉద్యమానికి తీరని లోటనీ సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, భూపోరాటాల్లో, కార్మిక హక్కుల సాధనలో ఆమె ఎప్పుడూ మిలిటెంట్‌గా ముందుండేదనీ గుర్తు చేశారు. ఆమె ఒక నిజమైన పోరాట యోధురాలు అన్నారు. వ్యక్తిగతంగా ఎంతో ఆప్యాయత కలిగిన వ్యక్తి అన్నారు. అభ్యుదయ భావాలతో జీవించి, సమాజ మార్పు కోసం నిరంతరం కృషి చేసిందన్నారు. ఆమె భర్త ఆనంద్ కూడా పూర్తి కాల కార్యకర్తగా ప్రజానాట్య మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. నూర్జహాన్ మరణం సీపీఎంకు అపార నష్టం. కుటుంబానికి ఆమె లేని లోటు ఎప్పటికీ తీరనిది. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. కుటుంబానికి హృదయపూర్వక సానుభూతి తెలియజేసారు. ఆమె ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగుదామని తెలిపారు. ఇదే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్, రాజయ్య, రమేష్ గౌడ్, సతీష్, శివ కుమార్, యదా గౌడ్ తది తరులు పాల్గొన్నారు.




# బ్లాక్ స్పాట్ లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

విజయవాడ : పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ శుక్రవారం ఎన్ హెచ్ ? 65 పై బ్లాక్ స్పాట్స్ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామానికి బస్సు యాత్ర చేరుకుంది. జిల్లా ప్రభుత్వ అధికారులతో కలిసి కేతనకొండ, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, వారధి, ఎనికేపాడు 24కే కల్యాణ మండపం వరకు ప్రత్యక్షంగా పరిశీలించి మొత్తం 28 బ్లాక్ స్పాట్స్ (రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు)ను గుర్తించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు సూచనలు, చర్యలు చేపట్టనున్నారు. ఎన్ హెచ్ -65 పై ఇబ్రహీంపట్నంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం..

జగిత్యాల : రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25శాతం అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు.

రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు చిరస్మరణీయం.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 11.

బలహీన వర్గాల దీనజన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషివంతుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉషనగల్ల స్వామి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలన కోసం, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. పూలే ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ విద్యను అభివృద్ధి సాధనంగా భావించాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు తుడుం నర్సింగరావు, యూసుఫ్, మల్లేశం, నవీన్, బాలకృష్ణ, పుట్ట నవీన్, శ్రీకాంత్, శ్రీనివాస్, భరత్, నందు, తుడుం స్వామి, శ్రీహరి, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే రింగ్ రోడ్డు పనులు ప్రారంభానికి కృషి

-రింగ్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని సీఎం హామీ
-భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి చొరవ తీసుకుంటా
-అంగీకరించని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు
-మెదక్ ఎంపీ రఘునందన్ రావు



గజ్వేల్:11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్ లో ఉందనీ,ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా మీనమేషాలు లెక్కపెడుతున్నాయనీ మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావ్ అన్నారు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డు ను స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నర్మెట్ట కు వచ్చినప్పుడు గజ్వేల్ అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించడం జరిగిందనీ,సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా సీఎం చెప్పడం జరిగిందని అన్నారు.

రింగ్ రోడ్డు వ్యవహారం లో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి నేనే స్వయాన రావడం జరిగిందనీ,జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతు తో మాట్లాడంలో చొరవ తీసుకుంటామనీ అన్నారు.ఒక వేళ రైతు భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షం లో చట్ట ప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామనీ అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తక్షణమే రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి


-250 గజాల ప్లాట్లను ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు
-ఇచ్చిన హామీని నెరవేర్చమని అడిగితే నిర్బంధాలకు దిగడం బాధాకరం
-రైతుల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం
-బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం:11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

వంటిమామిడి కూరగాయల మార్కెట్ తరలింపులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. రైతులకు ఇచ్చిన ప్లాట్ల హామీని నెరవేర్చిన తర్వాతే భూమి పొజిషన్ కు రావాలంటూ బీజేపీ ములుగు మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి యత్నించడంతో పోలీసులు అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల పరిధిలోని వంటి మామిడి కూరగాయల మార్కెట్ లో ఉదయం మార్కెట్ నిర్వహణకు బిఆరెస్ ప్రభుత్వ హయాంలో 60 ఎకరాల భూమికి 8 లక్షల చొప్పున ప్రభుత్వం రైతులకు చెల్లించింది.అదేవిధంగా డబ్బుతో పాటుగా 250 గజాల ప్లాట్లను ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారని భూ బాదితులు తెలుపుతున్నారు.

అయితే రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండానే భూమి పొజిషన్ కు రావడంతో బాదితులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. బాధితులకు అండగా బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ నిలిచారు.రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, అధికారులు వారిని రోడ్డు పాలు చేయడం బాధాకరమని ఒంటిపై డీజిల్ పోసుకుని ఆందోళన చేపట్టారు.పోలీసులు అడ్డగించి లక్ష్మణ్ గౌడ్ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వం,అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీని నెరవేర్చమని అడిగితే నిర్బంధాలకు దిగడం బాధాకరమన్నారు.రైతులకు పక్షాన ఎంతటి ఉద్యమానికైనా తాము సిద్ధంగా ఉన్నామని, తక్షణమే రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని పేర్కొన్నారు.ప్రజా పాలన పేరుతో ప్రజలకు మంచి చేయడం ఏమోకానీ ఇలా హామీలను తుంగలో తొక్కడం ఏంటని లక్ష్మణ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.




# పూలే ఆశయాలే సమాజానికి మార్గదర్శకం- కుమ్మరి రాజు

మల్కాజిగిరి,ఏప్రిల్11(ప్రజా కలం ప్రతినిధి)

మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతిని పురస్కరించుకుని వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ చౌరస్తాలో పూలే జయంతి కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల విద్యా , సామాజిక అభివృద్ధికి ఫూలే చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. హసమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.ప్రస్తుత సమాజంలో కూడా ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని,బహుజనులు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య ,ఐక్యత ఎంతో అవసరమని సూచించారు. కార్యక్రమంలో మొహమ్మద్ రషీద్, శ్రీనివాస్ చారి,కే. లక్ష్మణ్ రావు,కనమల నాగరాజ్,బహుజన సంఘ నాయకులు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

మల్కాజిగిరి,ఏప్రిల్ 11(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి గాంధీ పార్క్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం జరిగాయి.ఈ కార్యక్రమానికి జస్టిస్ చంద్రకుమార్,మాజీ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆశయాల గనుగుణంగా పనిచేయాలంటే ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల పార్టీలకు కాకుండా ఎస్సీలను బీసీలను దోచుకునే పార్టీలకు ఓటు వేయవద్దు అని అన్నారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం తదితర ప్రలోభాలను పెట్టి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల ఓట్లను కొనుక్కొని గద్దనెక్కే పాలకులు ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీల వారికి ఏమి చేయరని ఇప్పటికైనా మన ఓటు మనం వేసుకోవడానికి పూలే ఆశయాలను నెరవేర్చడానికి వీరి జయంతి రోజైనా కంకణ బదులు అయి ముందుకు పోవడానికి ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి ప్రకాష్,బత్తిని నరసింహ గౌడ్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచందర్ మాదిగ, సిపిఐ నాయకులు యాదగిరి నాగరాజు,వివిధ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామనపూడి లో అక్రమ చెరువు తవ్వకాలు

గుడివాడ : గుడివాడ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా చెరువుల తవ్వకాలు పెరుగుతున్నాయి. నియమ నిబంధనలు పాటించకుండా లోతైన గుంతలను చెరువులుగా మార్చడం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతోంది. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ఈ సమస్య రోజు రోజుకీ పెరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇటీవల గన్నవరం ప్రాంతంలో జరిగిన విషాద ఘటన అందరినీ కలచివేసింది. చెరువులో మునిగి ముగ్గురు బాలురు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ చెరువు కూడా అక్రమంగా తవ్వబడినదేనని స్పష్టం . సరైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు... అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నోటిమాటగా ప్రకటించారు.. గుడివాడ రామనపూడి చెరువులో రాత్రి పగలు లేకుండా మట్టిని దోచేస్తుండడంతో "ఇంకా ఎంతమంది బలయ్యాక అధికారులు స్పందిస్తారు?'' అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు కలిసి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు..



# ఒకే సంస్థలో రెండు సర్వీసులు వద్దు

- ఆర్టిజన్ కార్మికులకు ఏ పీ ఎస్ ఇ బి సర్వీసులు అమలు చేయాలి
- విద్యుత్ జేపసీ జిల్లా సీనియర్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి
- గజ్వేల్ డివిజన్ లో 4 వ రోజుకు చేరిన ఆర్టిజన్ కార్మికుల సమ్మె

గజ్వేల్:11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన సమ్మె గజ్వేల్ డివిజన్‌లో 4 వ రోజు కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా విద్యుత్ జేఏసీ సీనియర్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు.

నాలుగు రోజుల నుండి గజ్వేల్ డివిజన్‌లో ఆర్టిజన్ కార్మికులు,విధులు బహిష్కరించి రోడ్డుపై కూర్చున్నాం.400 కేవీ,33/11 కేవీ సబ్ స్టేషన్లు,ఫీల్డ్‌లో బ్రేక్‌డౌన్‌లు చూసేది మేమే. అయినా మాకు ఉద్యోగ భద్రత లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హామీల అమలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆర్టిజన్ కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి,వెట్టిచాకిరీ ఆపాలి "ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పేరుతో ఆర్టిజన్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. లైన్‌మెన్ పని నుండి మీటర్ రీడింగ్ వరకు అన్నీ మేమే చేస్తున్నాం. కానీ జీతం మాత్రం దినసరి కూలీ కంటే తక్కువ. గత ప్రభుత్వ నిర్లక్ష్యం:గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మమ్మల్ని మోసం చేసింది. రెగ్యులరైజ్ ఫైల్‌ను పక్కన పడేసింది.

ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలవాలి.ఆర్టిజన్ కార్మికులందరినీ సంస్థలో కన్వర్షన్ చేస్తూ జీవో విడుదల చేయాలి. లేనిపక్షంలో సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే ప్రభుత్వానిదే బాధ్యత'' అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్, జగదేవపూర్,గజ్వేల్,వర్గల్, దౌల్తాబాద్,కొండపాక, కుకునూరుపల్లి, సెక్షన్ల ఆర్టిజన్ కార్మికులు,జేఏసీ నాయకులు రవి, బిక్షపతి, దాసు, వెంకట స్వామి, అక్బర్, ఖరార్, పెద్ద ఎత్తున పాల్గొని 'కన్వర్షన్ కావాలి – రెగ్యులర్ చేయాలి' అంటూ నినాదాలు చేశారు.

# అందరికీ ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే

**జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో పాల్గొన్న**

**పార్టీ సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

జ్యోతిబాపూలే ఆశయాలు ఫలించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు మను ధర్మ విధానాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలో కుల మత రహిత సమాజాన్ని నిర్మించడంలో అదేవిధంగా అంటరానితనాన్ని నిర్మూలించడంలో అట్టడుగున జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు బానిసత్వం నుండి విముక్తి పొందడానికి భారతదేశంలో అందరికీ విద్యా విధానంను ప్రవేశపెట్టిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే గారి 199వ జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న రోజుల్లో జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి కుల రైతసమాజాన్ని నిర్మించడంలోను, అట్టడుగున జీవిస్తున్న బడుగు బలహీన వర్గాలను చైతన్యవంతులను చేయడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో విద్యాలయాలు నెలకొల్పి ఉచితంగా విద్య అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు బండ యాదమ్మ సిపిఐ సీనియర్ నాయకులు వీరస్వామి, సిపిఐ సహాయ కార్యదర్శి రెడ్యా నాయక్, గిరిజన సమాఖ్య నాయకులు రామావత్ పాండు నాయక్, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలు యువతకు ఆదర్శం.

**- అదనపు కలెక్టర్ అబ్దుల్ అహ్మద్.**

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 11.

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రెండు వందల సంవత్సరాల క్రితం




జన్మించిన మహాత్మ జ్యోతిబా పూలే జీవితం, ఆయన సాధించిన విజయాలు, ఎదుర్కొన్న కష్టనష్టాలు నేటి యువత తెలుసుకోవాలని సూచించారు. సమాజంలో కుల, మత, జాతి, లింగ భేదాలు లేకుండా ప్రజలు జీవించడానికి మహాత్మ జ్యోతిబా పూలే వంటి మహనీయులు చేసిన త్యాగాలే కారణమని పేర్కొన్నారు. చదువుతోనే జీవితంలో ఎదగవచ్చనే దృఢ సంకల్పంతో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆయన విద్యను కొనసాగించారని తెలిపారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి బాలికల విద్యకు నాంది పలికిన గొప్ప సంస్కర్తగా జ్యోతిబా పూలే నిలిచారని కొనియాడారు. కుటుంబ సభ్యులు, సమాజం అడ్డంకులు సృష్టించినా లక్ష్యసాధన కోసం పట్టుదలతో ముందుకు సాగిన జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, డీఆర్వో నాగరాజమ్మ, బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీ, నాయకులు పయ్యావుల రాములు, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య, మురళీకృష్ణ, నవీన్ గౌడ్, ప్రశాంత్, పర్శరాములు, కోటగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డిని సన్మానించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేమ్ నరేందర్ రెడ్డి ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి శాలువాతో సన్మానించారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన శ్రీ వేం నరేందర్ రెడ్డి ని చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్,సుధీర్ రెడ్డి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గణితశాస్త్రంలో అఫ్జర్ అహ్మద్ కు పీహెచ్.డీ.

పటాన్ చేరు ఏప్రిల్ 11 (ప్రజా కలం) ప్రతినిధి

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి అఫ్జర్ అహ్మద్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల ఆప్టిమైజేషన్ అంశాలపై ఒక అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు ఈ డాక్టరల్ పరిశోధన, పర్యావరణ సుస్థిరతను పరిగణనలోకి తీసుకుంటూ, త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి ఒక అధునాతన నమూనాను అందిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం, నిల్వ, రవాణా సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించిన రెండు గిడ్డంగుల వ్యవస్థపై దృష్టి పెడుతుందన్నారు. హరిత సాంకేతికతలను అవలంబించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపై ఇది గట్టిగా ప్రయత్నించినట్టు పేర్కొన్నారు ధరపై ఆధారపడిన డిమాండ్, పాక్షిక బ్యాక్ లాగింగ్, కాలంతో పాటు మారే నిల్వ ఖర్చులు వంటి కీలకమైన ఆచరణాత్మక అంశాలను పొందుపరుస్తూ, ఈ పరిశోధన ఆధునిక సరఫరా గొలుసు నిర్వహణ కోసం ఒక సమగ్రమైన, వాస్తవికమైన ఫ్రేమ్ వర్కును అందిస్తుందని వివరించారు.

సుస్థిరత–ఆధారిత వ్యూహాలను కార్యాచరణ సామర్థ్యంతో అనుసంధానించడం ద్వారా, లాభదాయకతను పర్యావరణ బాధ్యతతో సమతుల్యం చేయాలనుకునే వ్యాపారాలకు ఈ నమూనా విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు డాక్టర్ అఫ్జర్ అహ్మద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్

గజ్వేల్ :11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో శనివారం గిరిపల్లి గ్రామానికి చెందిన అక్షయ వివాహానికి పుస్తె మట్టెలు చీర సారే అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అంటూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నవవధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేసిన గోలి మమతా సంతోష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట బాలచంద్రం, దేశ బోయిన బాలచంద్రం, నవ వధువు అక్షయ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 16న మండల తాపీ మేస్త్రి మరియు సెంట్రింగ్ మేస్త్రీల సంఘం ఎన్నికలు.

గజ్వేల్:11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం తాపీ మేస్త్రి మరియు సెంట్రింగ్ మేస్త్రిల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహిస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు కప్పు చంద్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. మండల అధ్యక్ష పదవి మరియు ఉపాధ్యక్ష పదవిని ఓటింగ్ పద్దతిలో ఎన్నుకోవడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని,ప్రతి ఒక్కరు పాల్గొని మీకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాల్సిందిగా కోరుచున్నాము. అదేవిధంగా ఎవరైతే మండల అధ్యక్షునిగా మరియు ఉపాధ్యక్షుడిగా



నిలబడుతున్నారో, అభ్యర్థి అధ్యక్షునికి పోస్టుకు 10000 రూపాయలు,ఉపాధ్యక్షులు పోస్టుకు 5000 రూపాయలు డిపాజిట్ చేయవలెను. ఈ పదవులు ఐదు సంవత్సరాల వరకు ఉంటుంది . ఎవరైనా ఉండాలనుకుంటున్న సభ్యులు జిల్లా ఉపాధ్యక్షునికి దగ్గర పేరు నమోదు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో బాల దుర్గయ్య, గుంటుక రవి,పెరక పర్శరాములు,పంజలా చెంద్ర గౌడ్, గుంటుక రామేష్,నర్సీ మల్లేష్,నాయిని తిరుపతి,తాపీ మేస్త్రీలు మరియు సెంట్రింగ్ మేస్త్రి పాల్గొన్నారు..

# నేటి సమాజానికి జ్యోతిరావు పూలే స్ఫూర్తి

**అంబేద్కర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

మహేశ్వరం ఏప్రిల్ 11, (ప్రజా కలం)

నేటి సమాజానికి జ్యోతిరావు పూలే స్ఫూర్తి అని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. భారతదేశ సామాజిక విప్లవ, పితామహుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే,జయంతి సందర్భంగా ఆమహనీయునికి భక్తి పూర్వక నివాళులు సమాజంలోని అంటరానితనం కుల వివక్షణపై రాజీలేని పోరాటం చేసిన శక్తి పూలే విద్యా ద్వారానే అజ్ఞానపు చీకటి తొలగిపోతాయని నమ్మి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళా విద్యా కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిది సత్య శోధక్ సమాజ్ ద్వారా సామాజిక సమానత్వం కోసం వారు వేసిన పునాదులే నేటి ఆధునిక మార్గదర్శకాలు ఆ మహనీయుని ఆశయ సాధనలో మనమందరం పునరంకితం అవుదాం..జయంతి వేడుకల్లో మహేశ్వరం గ్రామపంచాయతీ అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు యువకులు అందరూ కలిసి పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



గజ్వేల్ :11 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు,ఆలయ కమిటీ చైర్మన్(టిఎండి) కైలాస లక్ష్మణ్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని నేటి నుండి 6 రోజుల వరకు నిర్వహించే విశేష పూజా కార్యక్రమాల్లో ప్రతిరోజు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని,ఈ సంవత్సరం ఆలయంలో నూతనంగా పుష్కరిణి, నవగ్రహ ప్రతిష్ట,మొదలగు విశేష ప్రత్యేక కార్యక్రమాలు,జరుగుతున్నాయని స్వామివారి కల్యాణంలో రథోత్సవంలో పాల్గొనాలని, బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు అలాగే బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో యజ్ఞచార్య ఉదయ్ కుమార్ ఆచార్యులు,ఆలయ ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు, కోశాధికారి అత్తెల్లి కిషన్,ఉపాధ్యక్షులు ఎడెల్లి శ్రీనివాస్,మాందాల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శులు గందే యాదగిరి, దేవులపల్లి రాజారామ్,ఆలయ కమిటీ సభ్యులు,వికాస తరంగిణి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య కార్యక్రమం

**మహేశ్వరంలో ర్యాలీ నిర్వహించిన**

**మండల వైద్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్పన**




మహేశ్వరం ఏప్రిల్ 11, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమములో భాగంగా మహేశ్వరం మండల వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్పన. హెచ్ ఈ ఓ నరసింహ స్వామి. నోడల్ ఆఫీసర్ సువర్ణ. ఏఎన్ఎం జేడి లిల్లీ. ఆశా వర్కర్లు శైలజ. చంద్రకళ. లక్ష్మి తదితరులు కలిసి ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప్పుగడ్డ తండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్. తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు. మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ జోరాల రమేష్. మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యాల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం కోపరేట్ సొసైటీ మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్. సేవియా నాయక్. ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. స్వర్ణ గంటి భూషణ్. పీనమౌని శ్రీకాంత్ ముదిరాజ్ .గంగారం గ్రామపంచాయతీ సభ్యులు రవి నాయక్. కార్మిక సంఘం నాయకులు కటికల శంకర్ ముదిరాజ్. స్వర్ణ గంటి చంద్రయ్య. కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతికి ఘన నివాళి

**మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి**

**హంస ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్**

గజ్వేల్:11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ అంబేద్కర్ భవన్లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మాల మానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి వంశ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్ మాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా జరిపించి పూలవమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది,మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు



అర్పిస్తున్నాం. అంబేద్కర్ జయంతోత్సవాల కమిటీ మరియు అంబేద్కర్ షాపింగ్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు ప్రజా సంఘ నాయకులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## పాలెంలో బహుజనుల పితామహుడు జ్యోతిరావు పూలే జయంతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:

శనివారం ఉదయం జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం (ఏ.వై.ఎస్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో గ్రామ సర్పంచ్ పలిగిరి రాధారవి మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితాంతం సమస్త బహుజనుల కోసం, మరి ముఖ్యంగా మహిళా జాతి అభ్యున్నతి కోరుతూ అన్ని రంగాల్లో వారికి ప్రాతినిధ్యం ఉండాలని కోరడమే కాకుండా స్వయాన కృషి చేసిన ఘనత ఉందన్నారు. ఇక ముందు మాట్లాడుతూ ప్రజల్లో మూఢనమ్మకాలు, అజ్ఞానం తొలగిపోవాలంటే వారికి ఉచిత నిర్బంధ విద్య ముఖ్యమని చెప్పిన నిజమైన విద్యావేత్త అని కొనియాడారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళల కోసం పాఠశాలలను స్థాపించిన మహనీయుడని ప్రశంసించారు. వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలోని అన్ని రుగ్మతలపై ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్లు, ఎం.ఏ జాహీర్ ఏ.వై.ఎస్ అధ్యక్షుడు మల్లూరి బాబురావు, ప్రధాన కార్యదర్శి పలిగిరి గణేష్, రాజ్ కుమార్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మోర్తాడ్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ.జయంతి వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:

సామాజిక విప్లవకారుడు సత్యశోధకుడు విద్యా, రైతంగ పోరాటాలకు పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి



సందర్భంగా మోర్తాడ్ మండలంలోని సీనియర్ బహుజన నాయకులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల,మహిళా అభ్యున్నతి కొరకు వారికి సమాజంలో ప్రాతినిధ్యం ఉండాలని , వారిలో మూఢనమ్మకాలు , అజ్ఞానము తొలగిపోవాలంటే వారికి విద్య ముఖ్యమని చెప్పి మొట్టమొదటిసారిగా దళితులకు,మహిళలకు , బహుజనుల కోసం పాఠశాలలను స్థాపించిన మహనీయుడని ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే యొక్క పోరాటాలను స్మరించుకోవడం జరిగింది. వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలోని మూఢనమ్మకాలను అజ్ఞానులను అన్యాయాల పైన దోపిడి పైన తిరుగుబాటు పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లెడ చిన్నయ్య, కల్లెడ ఏలియా, మల్లూరి రాజారాం, కత్తి ముత్తెన్న,ఉగ్గెర భూమన్న,మామిడి రాజారెడ్డి, సుదర్శన్,అక్షయ్,రఘు, బోడ అలేఖ్య మహారాణి,సుగుణ, విజయ,కవిత,రూప తదితరులు పాల్గొన్నారు.






## బీసీ ఎస్సీ ఎస్టీలకు మొదట చదువునందించింది మహాత్మ జ్యోతిబాపూలే:సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి).

సంఘసంస్కర్త మహాత్ముడు జ్యోతిబాపూలే 200 జయంతి కార్యక్రమాన్ని సిపిఐ జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతో పాటు బీసీ మరియు ఎస్సీ ల ఉపకులాల సంఘ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం ఈ దేశంలో బ్రాహ్మణులకు, క్షత్రియులకు,వైశ్యులకు మాత్రమే చదువుకునే హక్కు ఉండేదని, మిగతా కులాల వారు చదువుకు నిరాకరించబడిందని అలాంటి సమయంలో మాలి (తెలంగాణా లో ముదిరాజ్ ) కుటుంబంలో పుట్టి పూలు అమ్ముకునే కుటుంబం నుండి వచ్చి మిషనరీ పాఠశాలలో చదువును అభ్యసించి ఆ చదువును మొదటగా తన భార్యకు నేర్పించి అక్కడి నుండి కుల మతాలకతీతంగా అందరికీ చదువును నేర్పించడం మొదలుపెట్టిన ఈ దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేనని కొనియాడారు.

రాజ్యాంగం రాసినటువంటి మహానుభావుడు అంబేద్కర్ కూడా పూలే ని తన గురువుగా పేర్కొనడం వెనకాల పూలే దంపతులు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు. నేడు శివాజీ జయంతులను జరుపుకోవడానికి ముఖ్య కారణం శివాజీ చరిత్రను తెలుసుకొని శివాజీ జయంతులను మొదటిసారిగా నిర్వహించింది మహాత్మ జ్యోతిబాపూలే అని ఇలాంటి చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత నేటి యువకుల పైన ఉన్నదని అన్నారు. మతం పేరుతో కులం పేరుతో చేసే రాజకీయాల వెనుకల ఎవరి ప్రయోజనాలు దాగినయో తెలుసుకోకుండా భారత దేశ అభివృద్ధికి ప్రధానమైన వాళు యువకులేనని అలాంటి యువకులు తప్పుదారి పడకుండా వాస్తవ చరిత్రలను తెలుసుకోవాలని అప్పుడే వారి జీవితాలతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది సమానంగా జీవిస్తారని అదే మనం మన పూర్వీకులకు ఇచ్చేటువంటి ఘనమైన నివాళులని అన్నారు. కింది కులస్తులకు చదువును చెప్పొద్దని రాళ్లతో దాడి చేసినటువంటి బ్రాహ్మణ వర్గానికి మళ్లీ చదువును చెప్పినటువంటి గొప్ప వ్యక్తులు జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే అని వీరి త్యాగం వల్లే నేడు అన్ని కులాలకు చదువు అందిందని కాబట్టి వారిని స్ఫూర్తిగా తీసుకోని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ఎన్ ఎస్ యు ఐ మాజీ కార్యదర్శి సాయి పంతుల, దళిత సంఘం నాయకులు దప్పు రామస్వామి,తొండ వెంకట,తెలంగాణా కళాకారుడు మా పల్లె శంకర్,మహిళా సంఘం అధ్యక్షురాలి హైమావతి, రజిత రజక సంఘం నాయకులు విటల్, రాజు, సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీనివాస్ చారి నగేష్ చారి, యాదవ సంఘం సత్యనారాయణ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, జానకిరామ్ నాయి బ్రాహ్మణ, నరసింహ ముదిరాజ్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, యువజన నాయకులు కీర్తి,సిపిఐ నాయకులు ఇమామ్, నరసయ్య, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు .

### - సమానత్వం, మహిళా విద్యకు మార్గదర్శి పూలే

### టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 11 (ప్రజా కలం): మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు. బి సి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన స్మైలీ వాకర్ అసోసియేషన్

గజ్వేల్ :11 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాల నాగులు కుటుంబాన్ని శనివారం స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 26,500 ఆర్థిక సహాయం అందజేసి,ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొత్త శ్యాంసుందర్ మాట్లాడుతూ,చిన్న వయసులో నాగులు మృతి చెందడం బాధాకరమని, మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో నాగుల కుటుంబానికి మా వంతు సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ముంబైలో ఆలిండియా ఆరసం వార్షికోత్సవం

### "దేశమంటే మార్కెట్ ఓయ్" ... పి.లక్ష్మీనారాయణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:

మహాత్మా ఫూలే 200వ జయంతి పురస్కరించుకొని ఆలిండియా ప్రగతిశీల రచయితల సంఘం (పిడబ్ల్యూఏ) 90వ వార్షికోత్సవం ముంబైలోని సజ్జాద్ జహీర్ సాహిత్య నగరి, మున్షీ ప్రేమ్‌చంద్ విచార్ మంచ్ (ఆర్ఎంఎంఎస్ హాల్లో) ఉత్సవంగా సాగింది. మణిపూర్‌లో పి.డబ్ల్యూ.ఏ స్థాపించి 50వసంతాలు పూర్తఐన సందర్భంగా,




సామ్రాజ్యవాద శక్తులు ప్రపంచాన్ని 3వ ప్రపంచ యుద్ధం వైపు నెడుతున్న తరుణంలో సాహిత్య సమ్మేళనం జరగడం విశేషం. ప్రారంభోపన్యాసం సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా చేయగా, సభకు పరిచయం ఆలిండియా పిడబ్ల్యూఏ కార్యదర్శి వినీత్ తివారీ చేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ నటి నదిరా బబ్బర్ ఉపన్యసించారు. మహారాష్ట్ర ప్రెసిడెంట్ జి.కె. ఐనాపురే, ఆంధ్రా నుంచి పిడబ్ల్యూఏ ఆలిండియా అధ్యక్షులు పి.లక్ష్మీ నారాయణ, అతిథిగా కామ్రేడ్ భల్చంద్ర కాంగో, ప్రధాన కార్యదర్శి సుఖ్‌దేవ్ సింగ్ సిర్సా, కామ్రేడ్ రాజన్ బావ్డేకర్, మహారాష్ట్ర ప్రెసిడెంట్ యేసు పాటిల్, జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రాకేష్ వాంఖేడే, ముంబై ప్రెసిడెంట్ డాక్టర్ ప్రద్న్య దయా పవార్, కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ పవార్ పాల్గొని తమ కవితలు ఉపన్యాసా లిచ్చారు. 15రాష్ట్రాల నుంచి అనేక సాహిత్యవేత్తలు హాజరైయ్యారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం..

### పూలే కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చేరు ఏప్రిల్ 11(ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించాలి.

### - జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన.

### - ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 11.(ప్రజాకలం):

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం లో పాల్గొన్న టీపీ జే ఏ సి ఫోరమ్ నాయకులు. సంగారెడ్డి జిల్లా కేంద్రం లో శనివారం జరిగిన సామాజిక విప్లవ కారుడు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహనికి పూల మాల వేసి జయంతి ని ఘనంగా జరుపుకున్నా నాయకులు . ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశలను కొనసాగించాలని ఆయన హితవు పలికారు. ఇట్టి కార్యక్రమం లో టీపీ జే ఏ సి రాష్ట్రా కో కన్వీనర్ వై అశోక్ కుమార్, సంగారెడ్డి కో ఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర నాయకులు జి మల్లయ్య ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, టీపీ జే ఏ సి మహిళా నేతలు ఆర్ లక్ష్మి మానస, రవిదాస్ సమగర మోచి సంఘం పట్టణ అధ్యక్షులు కానేరి సీతారాం, ఉపాధ్యక్షులు హెచ్ కిషన్చిత నంద్ బాలరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నీరు పెట్టగానే నువ్వు చేసిన

# తప్పు ఒప్పు అవుతుందా...?

- -పూటకో పార్టీ మారింది మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాదా
- -పాలకవర్గం ఎజెండా కాకుండా షాడో మేయర్ ఎజెండా అమలు చేశారా లేదా...?
- -ప్రజా పాలన అంటే ప్రజల సొమ్ము దోచుకోవడమేనా
- -బడంగ్ పేట మున్సిపల్ లో జరిగిన అవినీతిపై ఎమ్మెల్యే సబితామ్మ నోరు విప్పాలి
- -కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాకుండా సబితమ్మ గెలుపు కోసం ఎందుకు చేశావు
- -విలేకరుల సమావేశంలో నవరసాలు పండించిన మాజీ మేయర్
- -పాత గోడలకు సున్నం వేసి 40 లక్షలు దోచుకోలేదా
- -ప్రజాపాలనంటే రూ.122 కోట్లు దోచుకోవడమా
- -జరిగిన అవినీతి ఎవరు చేశారో బయటపడే బీజేపీ వరకు పోరాటం ఆగదు
- -ఎమ్మెల్యే సబితమ్మ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి ఇద్దరు ఒకటే
- -మహిళా లోకానికి తలవొంపు తెచ్చిన
- -ఎమ్మెల్యే సబితమ్మ మాజీ మేయర్ పారిజాత కమిషనర్ సరస్వతి
- -బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి
- -బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి





మహేశ్వరం, ఏప్రిల్ 11, (ప్రజా కలం)

పూటకో పార్టీ మారింది మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కాదా అని బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో దోచుకున్న, దాచుకున్న రూ. 122 కోట్ల ప్రజల సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాలోకి వెళ్లే వరకు పోరాటం చేస్తామని అవినీతికి పాల్పడిన ఏ ఒక్క రాజకీయ నాయకుడిని వదిలిపెట్టమని బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి ,సూరవ కర్ణారెడ్డి, నడుకుడి యాదగిరి పలువురు బిజెపి నాయకులు తెలిపారు. శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన రూ. 12 కోట్ల భారీ అవినీతి కుంభకోణం జరిగి డిప్యూటీ కమిషనర్‌తో పాటు 10 మంది అధికారులు సస్పెండైన విషయం 2 తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన రూ. 122 కోట్ల భారీ అవినీతి కుంభకోణం రాష్ట్రాన్ని కుదిపేస్తోందని బీజేపీ నేతలు మండిపడ్డారు. డిప్యూటీ కమిషనర్‌తో పాటు 10 మంది అధికారులు సస్పెండ్ కావడం ఈ అవినీతి ఎంత విస్తృతంగా జరిగిందో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు. బినామీ కాంట్రాక్టర్ అనకొండ లాంటి వ్యక్తి పన్నాల రాజేందర్రెడ్డి కి రూ.16 కోట్ల అభివృద్ధి పనులు అప్పజెప్పారన్నారు ఎవడబ్బ సొమ్మని అతని ఒక్కనికే అప్పజెప్పారని ప్రశ్నించారు. దోషులు బయట పడతారనే భయంతో బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా బడంగ్‌పేట్ నగర పంచాయతీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ దాకా అవినీతి నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని, ఈ దోపిడీపై మొదటి నుంచి బీజేపీనే పోరాటం చేస్తోందని తెలిపారు. ఇకపై ఈ పోరాటం మరింత తీవ్రంగా ఉంటుందని, అవినీతి చేసిన ఏ ఒక్క నాయకుడినైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇటీవల విలేకరుల సమావేశంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి జరగలేదని బిజెపి నాయకులు తనపై లేనిపోని బురద చల్లుతున్నారని కంటతడి పెట్టారు అన్నారు. బిజెపి నాయకులు పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారంటూ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. కంటతడి పెట్టినంత మాత్రాన అవినీతి ఆగిపోతుందా అని ప్రశ్నించారు. మరి అవినీతి జరగకపోతే 10 మంది అధికారులు ఎందుకు సస్పెండ్ అవుతారు. గతంలో బాలాపూర్ ప్రభుత్వ స్కూల్లో పాత గోడలకు 2 దర్వాజాలు 4 కిటికీలు వేయించిరూ. 40 లక్షల బిల్లులు పెట్టారన్నారు. స్కూల్లో చదువుతున్న ఆడపిల్లలకి బాత్రూం లేక ఇబ్బందులు పడితే బాత్రూం ఏర్పాటు చేయలేకపోయారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలకి అన్నగా అండగా నిలబడ్డాను అన్నారు. తాను ప్రశ్నించడం వలన బాత్రూంలు ఏర్పాటు చేశారు అన్నారు. ఆడపిల్లలకి సమస్య తీరిందన్నారు.ఎమ్మెల్యే సబితమ్మ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి ఇద్దరు ఒకటే అన్నారు.పాత గోడలకు సున్నం వేసి 40 లక్షలు దోచుకోలేదా అని రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రజల సొమ్ము దోచుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాల ఆడపిల్లల విద్యార్థుల కోసం 40 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తే ఆ నిధులను కూడా మాయం చేసి విద్యార్థుల ఉసురు పోసుకుని మీరు కాదని ప్రశ్నించారు. అక్కడ మహిళా విద్యార్థులు బాత్రూం పోలేక ఎన్నో అవస్థలు పడుతుంటే వారు కంటతడి పెట్టుకొని చెప్తుంటే బాధ మీకు ఇది కనిపించదని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మాజీ మేయర్ అవినీతి బాగోతం చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిమ్మల శ్రీకాంత్ గౌడ్,రమాదేవి శ్రీనివాస్, అనిత ప్రభు, నావారు శ్రీనివాస్ రెడ్డి,చిత్రం శ్రీనివాస్,పుల్లారెడ్డి, మద్రి అంజిరెడ్డి,ఏ యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన

### డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య కి వినతి పత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు ఎగిరిశెట్టి సైదులు మారుతి నగర్ కాలనీ వాసులు

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట మున్సిపల్ పరిధిలో శ్రీ మారుతి నగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం బడంగ్ పేట్ సర్కిల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన కాలనీ వాసులు రంగా రెడ్డి జిల్లా జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం తో శ్రీ మారుతి నగర్,మారుతి నగర్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డ్రైనేజీ పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడే లేడు అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బడంగ్ పేట్ సర్కిల్ వద్ద ప్లా కార్డులు పట్టుకొని కాలనీ అధ్యక్షులు ఎగిరిశెట్టి సైదులు,లింగం యాదవ్ ఆధ్వర్యం లో కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు.అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యను విన్నపించిన పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించే వరకు జిహెచ్ఎంసి కి పన్నులు కట్టమని కాలనీ వాసులు తెలిపారు.ఇదే అంశం పై నూతనంగా వచ్చిన కమిషనర్ సమ్మయ్య కాలనీ వాసులు కలవ గా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని కాలనీ హామీలు ఇచ్చారు.కాలనీ అధ్యక్షులు ఆధ్వర్యం లో కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రములో శ్రీ మారుతి నగర్ జనరల్ సెక్రెటరీ ఎస్ పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కే సంతోష్,మారుతి నగర్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిని కాపాడుకుందాం

### - పర్యావరణాన్ని సంరక్షిద్దాం

### రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం

### బడంగ్ పేట డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య




మహేశ్వరం, ఏప్రిల్ 11 (ప్రజా కలం)

భూమిని కాపాడుకుందాం -- పర్యావరణాన్ని సంరక్షిద్దాం -- రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం అని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పిలుపునిచ్చారు.బడంగ్‌పేట్ సర్కిల్–16, శంషాబాద్ జోన్, జిహెచ్ఎంసి పరిధిలో "ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో తొలి రోజు (2 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ఏప్రిల్ 11, 12 సందర్భంగా "ఈ–వేస్ట్ మెగా కలెక్షన్ డ్రైవ్" విజయవంతంగా నిర్వహించారు. డీఈఈ అభినయ్ కుమార్ , ఏఈ గంగా ప్రసాద్ కలిసి అన్ని కేంద్రాలను సందర్శించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఆపరేటర్లు, రిసోర్స్ పర్సన్స్‌ను అభినందించారు. పౌరులతో మట్లాడి ఈ–వేస్ట్‌ను సురక్షితంగా పారవేయడం, రీయూజ్ రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని లూప్ సస్టైనబులిటీ ఆర్గనైజేషన్ సహకారంతో సర్కిల్ పరిధిలోని 6 డివిజన్లలో సమన్వయంతో నిర్వహించామన్నారు. ప్రతి కలెక్షన్ సెంటర్‌కు ప్రత్యేక ఇంచార్జ్ ని నియమించి ఈ–వేస్ట్ సేకరణ చేపట్టామన్నారు. సేకరించిన వివరాలను లూప్ సస్టైనబులిటీ యాప్ ద్వారా నమోదు చేసి, ఈ–వేస్ట్ అందించిన లబ్ధిదారులకు రివార్డ్ పాయింట్లు జమ చేయబడుతున్నాయి. ఈ పాయింట్లను ప్రభుత్వం ఆమోదించిన ఎన్‌జీఓలు ఇతర కేంద్రాల్లో రిడీమ్ చేసుకుని, కొనుగోళ్లపై రాయితీలు పొందే అవకాశాన్ని తెలిపారు

ఈ–వేస్ట్ కలెక్షన్ సెంటర్లు

నాదర్‌గుల్ (డివిజన్–57) -- గుర్రంగూడ వార్డు కార్యాలయం, ప్రశాంతి హిల్స్ (డివిజన్–58) -- నంది హిల్స్ జిల్లెలగూడ (డివిజన్–59) -- సీనియర్ సిటిజన్ భవన్, గాయత్రీ నగర్,మీర్‌పేట్ (డివిజన్–60) -- మీర్‌పేట్ వార్డు కార్యాలయం, బడంగ్‌పేట్ (డివిజన్–61) -- జిహెచ్ఎంసి సర్కిల్–16 కార్యాలయం,బాలాపూర్ (డివిజన్–62) పాత ఎంఆర్వో కార్యాలయాలలో అన్ని కలెక్షన్ సెంటర్లలో పౌరులు చురుకుగా పాల్గొని ఈ–వేస్ట్ అందించి రివార్డ్ పాయింట్లు పొందారన్నారు. డ్రైవ్ నిర్వహణపై పౌరులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ జిహెచ్ఎంసి తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.



## కేర్ మోడల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

హైదరాబాద్,ఏప్రిల్ 11, (ప్రజా కలం ప్రతినిధి)

నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ వినయ్ కుమార్,పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆవుల రామచందర్ ముఖ్య అతిథిగా పాల్గొని యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో నెత్తిపై టోపి ధరించి ఈ వేడుకల్లో నేత్రపర్వాంగా పాల్గొన్నారు.కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు,సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని డాక్టర్ వినయ్ కుమార్ అభినందించారు. చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ విద్యను అందించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ మాట్లాడుతూ తమ విద్యార్థులకు చదువుతో పాటు మానవత్వం మంచితనం,పెద్దవారిని గౌరవించడంపై ప్రతిరోజు అవగాహన కల్పిస్తామని తెలిపారు.తల్లిదండ్రులు, టీచర్స్ కలిస్తేనే పిల్లలు అభివృద్ధి చెందుతారన్నారు. పిల్లలను ప్రోత్సహించి, మోటివేట్ చేస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,టీచర్స్ మాన్సీ జైన్,రాధిక, వసంత,రమ్య,సభ, నిర్మల,తేజస్వినిలు పాల్గొన్నారు.




## పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలి

### - ఎంపీ ఈటెల రాజేందర్

మల్కాజిగిరి,ఏప్రిల్11(ప్రజా కలం ప్రతినిధి)

సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సైనిక్‌పురిలోని పూలే విగ్రహానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేంద్ర స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లం క్యానం రాజ్యలక్ష్మీ,శ్రవణ్ కుమార్, మీనా ఉపేందర్ రెడ్డి, సునీత యాదవ్ తదితరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్య ప్రోత్సాహం కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని,సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకై పూలే చేసిన కృషి మరువలేనివి మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి,ఏప్రిల్ 11(ప్రజా కలం ప్రతినిధి)

సామాజిక న్యాయం,కుల వ్యవస్థ నిర్మూలనకు మహాత్మ జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆయన ఎంతగానో ప్రోత్సహించారని పేర్కొన్నారు.సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కల్పించడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,సిద్ధి రాములు, బైరు అనిల్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడు

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మల్కాజిగిరి ఏప్రిల్ 11 (ప్రజా కలం ప్రతినిధి) జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకొని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సైనిక్పురి లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే ఎందరికో ఆదర్శనీయుడని వారి సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ లలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు.ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
**A RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com